**ఓం శ్రీ మహాగణాధిపతయే నమ :**



బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని,
ధర్మ సంస్కృతి పరిరక్షణ వ్యవస్థాపకులు,
అభినవ విద్యా వాచస్పతి, స్మార్త సార్వభౌమ, మహా పాశుపత యజ్ఞ పురుష ప్రఖంఢ విద్వాన్, మహాలింగార్చన ధురీణ, వేద, స్మార్త, జ్యోతిష్య, ఆగమ, ధర్మశాస్త్ర, వాస్తు, ఉభయ వేదాంత ప్రతిష్ఠాంత పండితులు .

**భారతీ శంకర పీఠం.**

---

## పరిచయం:

లోక కళ్యాణమే ధ్యేయంగా, ధర్మంగా సాగుతున్న హిందూ మతాన్ని విశ్వవ్యాప్తం చేయాలి అనేదే ఆయన సంకల్పం. ప్రపంచంలోనే సనాతన ధర్మాలలో ఒకటైన హైందవ ధర్మాన్ని పరిరక్షించి దాని కీర్తి దశదిశల వ్యాప్తి చేయడానికి భారతీ శంకర పీఠాన్ని స్థాపించి, హిందూ మత దివ్యత్వాన్ని పరివ్యాప్తి చేయడమే జీవితాశయంగా ముందుకు సాగుతున్నారు. వ్యక్తిగత లాభాల ను, ఆశలను పక్కన పెట్టి ధర్మాన్ని రక్షించి సకల జనుల శ్రేయస్సే తన అభిమతంగా సాగుతున్నారు అభినవ విద్యా వాచస్పతి, స్మార్త సార్వభౌమ, మహాలింగార్చన ధురీణ, మహా పాశుపత యజ్ఞ పురుష ప్రఖంఢ విద్వాన్, బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని (వేధ, స్మార్త, జ్యోతిష్య, ఆగమ, ధర్మశాస్త్ర, వాస్తు, ఉభయ వేదాంతి ప్రతిష్ఠాంత పండితులు).



## వైదీక వేద కుటుంబంలో జననం..

బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని గారి తండ్రి శ్రీ అన్నవరపు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతిగారు, ప్రముఖ పంచాంగ కర్త. 1983లోనే 20 సంవత్సరాలకు సరిపడా పంచాంగం రాశారాయన. భద్రాచలం శ్రీరాముడి సన్నిధానంలో రామాయణ పారాయణం చేసిన ఆయన ఖగోళ శాస్త్ర రచన చేశారు. బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని గారి పెద్దన్నయ్య అన్నవరపు ఆంజనేయ ఘనాపాటి, వేములవాడ దేవస్థానంలో వేద పండితులు. రెండో అన్నయ్య శ్రీ అన్నవరపు సూర్య నారాయణ శాస్త్రి తిరుమల తిరుపతి దేవస్థానంలో వేద పండితులు. అవధాని అయిన ఆయన ముఖాలయం దగ్గరలో విధులు నిర్వహిస్తున్నారు. ఆ కుటుంబంలో పిన్నవారైన బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని గారు 1983 జూన్ 19న విజయవాడలో జన్మించారు.

## గురుకులంలో...

విజయవాడలో జన్మించిన బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధానిగారు అవనిగడ్డలోని గాయత్రి గురుకులంలో 1990 నుంచి 2001 వరకు శ్రీకృష్ణ యుజుర్వేదం, క్రమాంతం నిష్ణాతులై యోగ్యతా పత్రం పొందియున్నారు. అనంతరం 2002 నుంచి 2008 వరకు షోడశ ఖర్మలు, స్మార్తం, ఆగమ శాస్త్రం, ధర్మశాస్త్రం, ప్రతిష్ట విభాగం, జ్యోతిష్య శాస్త్రాన్ని అభ్యసించారు. అనంతరం 2011 వరకు విజయవాడలో ఉభయ వేదాంత ప్రతిష్టంభన చేశారు. యాజుష స్మార్త పూర్వ ప్రయోగంలో పంచదశ కర్మ విభాగంలో ఉత్తీర్ణత సాధించారు. వేదం, స్మార్త, ఆగమ, జ్యోతిష్య, ధర్మ, ప్రవచన శాస్త్రాలలో ఆయన నిష్ణాతులు.



## మహా సంస్థానంలో ప్రధానార్చకులు

బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని గారు విజయవాడలోని  సత్యానారాయణపురంలో గల  శ్రీ జగద్గురు పాదుకా క్షేత్రంలోని శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానంలో ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహించారు. వేదము తెలిసిన వారు. మానవ జాతి, హిందూ దర్మ పరిరక్షణే జీవితాభిలాషగా సాగుతున్నారు. అదే విధంగా ఒక సాధారణ వ్యక్తి జీవితం దివ్య  మయం అయ్యేలా.. ఆ వ్యక్తి, అతని కుటుంబం  సుఖశాంతులతో , పిల్లా పాపలతో వర్ధిల్లడానికి ధర్మానుసారం చేయాల్సిన క్రతువులు నిర్వహించడంలో ఆయన ఘనాపాటి.



**ఆ క్రతువులు ఇవే..**

-అగ్నిస్తంభనం (అగ్నిహోత్రంలో దిగి హోమం చేయుట )

-బృహదష్ట ద్రవ్య సహిత ఏకాదశ ద్రవ్య పూర్వక లక్ష్మీ గణపతి హోమం

-ఉగ్రరథ శాంతి

-భీమరథ శాంతి

-నవచండి, శతచండి యాగములు

-స్మార్తం

-పంచాంగం

-బ్రహ్మ మేధాంతం

-షోడశం

-ఉషోత్సర్గం (కోరికలు నెరవేరేందుకు )

-లక్షవర్తి వ్రతాలు

-పాశుపత ప్రయోగ ఉపసంహార హోమాలు

-విశేష కాలసర్ప శాంతి హోమం

-అమృత, మృత్యుంజయ అఘోర రుద్రపాశుపత హోమం

-రుద్రయామళోక్త మహామణ్యులింద్ర పాశుపత హోమం

-శతరుద్రం, మహారుద్రం, అతిరుద్ర యాగాలు

-మహా సుదర్శన లక్ష్మీ నరసింహ పాశుపత యాగం

-అష్టోత్తర శత (108) మహామంత్ర హోమములు

-విశేష దేవత విగ్రహ ప్రతిష్టలు

-శంకు స్థాపనలు,  ఉపనయనాదీ క్రతువులు




## భారతీ శంకర పీఠం ఆశయాలు:-

పైన వివరించిన లక్ష్యాలతో పాటు...

- పూజలకు పునస్కారాలకు నోచుకోని ఆలయాలను జీర్ణోద్ధరణ (పునరుద్ధరణ) చేయడానికి సంకల్పించారు.

-360 శివలింగాలతో..మహా లింగేశ్వర ఆలయ నిర్మాణం -వేంకటేశ్వర ఆలయ నిర్మాణం

-నవ దిక్కు ప్రత్యేక నవగ్రహ ఆలయ నిర్మాణం -అనాధాశ్రమం, వృద్ధాశ్రమం స్థాపించడం

-ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి నిర్మించడం -నిత్యాన్నదానం -వేద పరిరక్షణ

ఆచరణలో పెట్టాలి అనుకుంటున్న ఆలోచనలు

-హిందుత్వం విశ్వవ్యాప్తం కావాలి. త్రివర్ణ పతాకంలా ప్రతీ ఇంటిపై కాషాయ వర్ణం ఎగరాలి.

-ప్రపంచానికి తెలిసేలా 2019 నవంబర్‌లో విశ్వశాంతి కోసం అతిరుద్ర యాగం చేయాలి.

-300 మంది వేద పండితులతో 11 రోజుల పాటు అతిరుద్ర మహాయాగం చేయ సంకల్పించారు.

అలాగే భారతీ శంకర పీఠం నందు 11 వేల మందిని భారతీ శంకర పీఠంలో సభ్యులుగా చేర్చి హైందవ మత పురోగతికి కృషి చేసేలా వారిని ప్రేరేపించడం. ఈ సంఖ్య కాలక్రమేణ లక్షాధిక సంఖ్యలో సభ్యులన్ని చేర్చి ఏక తాటిపై నడిపించి హైందవ ధర్మాన్ని ప్రకాశవంతం చేయాలని సంకల్పం.

ఈ లక్ష్యాల సాధన కోసం.. ఆలోచనలకు రూపురేఖలు ఇవ్వడానికి దాదాపు దశాబ్దాల కాలం నుంచి ధర్మస్థాపనకై పరితపిస్తూ గత నాలుగు సంవత్సరాల నుండి బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని గారు ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారు.

- -2012లో శంషాబాద్ నందు శృంగేరి శారదా పీఠం నందు నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు.
- -2013లోహైదరాబాద్‌లో దేవి నవరాత్రులు, గణపతి నవరాత్రులు, మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.
- -2014లో ఖమ్మం శ్రీ శారదా పీఠంలో దేవీ నవరాత్రులు, కార్తీక మాస ఉత్సవాలు నిర్వహించారు.
- -2015లో తిరుపతిలో మహాశివరాత్రి ఉత్సవాలు, గణపతి నవరాత్రి ఉత్సవాలు,దేవీ నవరాత్రులు నిర్వహించారు.
- -2016లో విజయవాడలో దేవీ నవరాత్రులు నిర్వహించారు.
- -2016-17లో తిరుపతిలో మహాశివరాత్రి ఉత్సవాలు, గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.
- -2017లో ఖమ్మంలో దేవీ నవరాత్రులు, గణపతి నవరాత్రులు నిర్వహించారు
- -2018లో ఖమ్మంలో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.
- -2018- తిరుపతిలో దేవీ నవరాత్రులు నిర్వహించారు
- -2018లోతిరుపతిలో గణపతి నవరాత్రులు నిర్వహించారు.
- -2018 లో నవంబర్ 17 నుంచి 28 వరకు శతరుద్రయాగంహైదరాబాద్‌లో చేపట్టారు.
- -2018 డిసెంబర్ 31 నుంచి 2019 జనవరి 4 వరకు మహాసుదర్శన యాగంహైదరాబాద్‌లో నిర్వహించారు.

అదే విధంగా ఈ 2019లోహైదరాబాద్‌లో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు.

- 2019 మేలో శంకర జయంతి సందర్భంగా రుద్రయాగ చేపట్టనున్నారు.
- 2019 నవంబర్ (కార్తీక మాసంలో) 300 మంది వేదపండితులతో 11 రోజుల పాటు అతిరుద్ర మహాయాగం చేయ సంకల్పించారు.

